# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 256 | వరంగల్ | శుక్రవారం, 10 జులై 2026 | పేజీలు : 02




శ్రీశ్రీనివాస పవర్ లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ

# కాంగ్రెస్ వశం

- కాంగ్రెస్ ప్యానల్ నూతన అధ్యక్షుడిగా పసునూరి మధుసూదన్ ఏకగ్రీవ ఎన్నిక
- అభినందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలంలోని శ్రీ శ్రీనివాస పవర్ లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా కాంగ్రెస్ ప్యానెల్‌కు చెందిన కొడకండ్ల గ్రామ మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 9 డైరెక్టర్ స్థానాలకు గాను 9 మంది డైరెక్టర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ తో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లందరికీ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, పద్మశాలి కులస్తుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కొడకండ్ల మండలంలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చేనేత, పవర్‌లూమ్ కార్మికుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.



పాలకుర్తి బ్లాక్ ఆత్మ చైర్మన్‌గా

# ఎర్రబెల్లి రాఘవరావు ఏకగ్రీవ ఎన్నిక

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన చైర్మన్..**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి బ్లాక్ ఆత్మ (ATMA Agricultural Technology Management Agency) చైర్మన్ గా పాలకుర్తి మండలం విస్నూరు గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాఘవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాలకుర్తి బ్లాక్ ఆత్మ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఎర్రబెల్లి రాఘవరావు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన ఆత్మ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, ఆధునిక సాగు విధానాల ప్రోత్సాహం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం మరింత సమర్థవంతంగా చేరేలా ఆత్మ సంస్థ కీలక పాత్ర పోషించాలని సూచించారు. 2ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తూ, ప్రభుత్వ వ్యవసాయ కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పన్నీర్ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెపాక భాస్కర్, ఎండి.మదార్ రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసిన వరంగల్

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రకాష్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని వరంగల్ జిల్లా నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మీసాల ప్రకాష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.





పాలకుర్తిలో బీఎల్వోల

# ఇష్టారాజ్యం!

- ఒకే చోట సమూహంగా కూర్చుని నమోదు
- నేరుగా ఓటర్లకు ఫోన్ చేసి రావాలని సూచన

2

పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | శుక్రవారం, 10 జులై 2026

# గోపా మహావృక్షంగా ఎదగడంలో సుబ్బారావు గౌడ్ పాత్ర చిరస్మరణీయం

- **గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్**



పాలకుర్తి వాణి, ఖమ్మం :మాజీ ఎమ్మెల్యే, గౌడ్ సమాజ ప్రముఖ నాయకులు కీ.శే. వంగా సుబ్బారావు దశదిన కర్మ సందర్భంగా నిర్వహించిన స్మారక కార్యక్రమంలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవనే పరమావధిగా భావించి నిబద్ధత, నిజాయితీ, నిస్వార్థ సేవాభావం, నిరాడంబర జీవనశైలితో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అరుదైన నాయకుడు వంగా సుబ్బారావు ని కొనియాడారు. సమాజం కోసం అహర్నిశలు శ్రమించి, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామాజిక ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని పేర్కొన్నారు. గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆవిర్భావం, సంస్థ విస్తరణ, బలోపేతంలో వంగా సుబ్బారావు అత్యంత కీలకమైన పాత్ర పోషించారని డాక్టర్ బండి సాయన్న గౌడ్ గుర్తు చేశారు. ఆయన దూరదృష్టి, అంకితభావం, సమాజం పట్ల ఉన్న అపారమైన ప్రేమ కారణంగానే నేడు గోపా మహావృక్షంగా ఎదిగి వేలాది మంది అధికారులను, ఉద్యోగులను, వృత్తి నిపుణులను ఏకం చేస్తూ గౌడ్ సమాజ అభ్యున్నతికి విశిష్ట సేవలు అందిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, గోపా కార్యవర్గ సభ్యుడు కొత్త పుల్లయ్య గౌడ్, తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, ప్రధాన కార్యదర్శి మారకం లింగయ్య గౌడ్, బీజేపీ నాయకుడు వి.వి. రమేష్ గౌడ్, గోపా ఉపాధ్యక్షుడు డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ పర్సా రాంబాబు గౌడ్ తో పాటు పలువురు నాయకులు, గౌడ్ సమాజ ప్రముఖులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బీఎల్వోల ఇష్టారాజ్యం!

- **ఒకే చోట సమూహంగా కూర్చుని నమోదు**
- **నేరుగా ఓటర్లకు ఫోన్ చేసి రావాలని సూచన**



**(పాలకుర్తి వాణి ప్రత్యేక ప్రతినిధి):** పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో BLO లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఆడిందే ఆట.. పాడిందే పాట అన్న రీతిలో కొనసాగుతుంది వారి విధుల నిర్వహణ. SIR 2026 సర్వే పత్రాల నమోదును కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తూ ఉంది. ఉన్నతాధికారులు ఈ ప్రక్రియను నిరంతరంగా పర్యవేక్షిస్తూ ప్రతిరోజు కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు. నిర్విరామంగా కృషి చేస్తున్నారు కూడా. అయితే జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని BLO లు అందరూ ఏకమై కొత్త పద్ధతిని ఎన్నుకున్నారు. ఇంటింటి సర్వే కాకుండా ఒకే చోట సమూహంగా కూర్చుని పత్రాలను నింపుతున్నారు. నేరుగా ఓటర్లకు ఫోన్ చేసి గుర్తింపు కార్డులతో ఫలానా దగ్గర రావాలని చెబుతున్నారు కూడా. తీరా అక్కడికి వెళ్ళాక ఇలా చేయాలి? అలా చేయాలి? అంటూ మళ్ల తిరిగి పంపిస్తున్నారు. కొందరు మేధావులు BLO ల ప్రవర్తనను ప్రజలు నేరుగా తప్పుపడుతున్నారు. ఇంటింటికి వచ్చి సర్వే చేయాల్సి ఉండగా ఇలా ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదని వాపోతున్నారు. అటు ఉన్నతాధికారుల సైతం బిఎల్ఓలా పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. వెంటనే తీరు మార్చుకొని సర్వేను పకడ్బందీ గా చేయాలని వారికి సూచిస్తున్నారు. ఓ అధికారిని వివరణ కోరగా ఇంటింటి సర్వే చేసేలా చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.

# ఓటర్ నమోదు వినియోగించుకోవాలి



పాలకుర్తి వాణి, పాలకుర్తి : భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న SIR (Special Intensive Revision) కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి పట్టణంలోని బొడ్రాయి వద్ద 57 వ పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓటరు జాబితాను,BLO, BLAల తో కలిసి బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ పరిశీలించి, అర్హులైన ఓటర్లకు అవసరమైన దరఖాస్తు ఫారాల వివరాలను నమోదు చేశారు.ఫారాలు నింపించుకోవాల్సిన పాలకుర్తి పట్టణ ప్రజలు 57 వ బూత్‌లకు చెందిన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ దరఖస్తులను త్వరిత గతిన నిర్ణిత గడువు లోపు పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న గౌడ్, ఉప సర్పంచ్ గేదపాక కిరణ్, బిఆర్ఎస్ నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి, ఎలమకంటి సతీష్, రేపాల అశోక్, కోలా నారాయణ,గాదే పాక శ్రీను,MD.రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## దివంగత సీనియర్ జర్నలిస్టు బొలగాని శ్రీనివాస్‌కు ఘన నివాళి

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** తొర్రూరు మండలం చికటాయపాలెం గ్రామానికి చెందిన దివంగత సీనియర్ రిపోర్టర్ బొలగాని శ్రీనివాస్ నివాసానికి మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, శ్రీనివాస్ సేవలను స్మరించుకొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, బిజ్జాల వరప్రసాద్, చికటాయపాలెం గ్రామ సర్పంచ్ చిధిరాల కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ సరస్వతి శేఖర్, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి నాగిరెడ్డి, ఉప సర్పంచ్ జీనుగ రవీందర్ రెడ్డి, పల్లె దయాకర్, బీరెల్లి మహేందర్ రెడ్డి, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ పాల్గొన్నారు.




## వృద్ధుల ఆరోగ్యం పట్ల ప్రణామ్ డే కేర్ సెంటర్ శ్రద్ధ

**లవకుమార్ రెడ్డి**

పాలకుర్తి వాణి, జనగామ : వృద్ధుల ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయరాదని ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా. లవకుమార్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రం ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో గురువారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు అధ్యక్షతన జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సులో లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల సౌకర్యార్థం ప్రతి వారం ఒకప్రత్యేక వైద్య నిపుణుచే పరీక్షా శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న ప్రముఖ నరాల వాద్యులు డా. కె. రంజిత్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధులు ప్రత్యేకించి షుగర్ వ్యాధి ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మధుమేహం ఎగుడు దిగుడు జరిగే సందర్భాలలో నరాలకు సంబంధించిన వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని అన్నారు. శిబిరంలో పాల్గొన్న 36 మంది వయోవృద్ధులకు పరీక్షలు నిర్వహించి సలహాలు ఇచ్చి అవసరార్థులకు మందులు కూడా ఉచితంగా వితరణ చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు అల్లాడి ప్రభాకర్ రావు, గాదె క్యాథరిన్, డా. చంద్రగిరి రాజమౌళి, పేర్వారం ప్రభాకర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు పెద్ది హరిబాబు, జగదీశ్వర చారి, డా. జి. సీతారాం, ఎల్. శంకర్లింగం, కీర్తి నర్సయ్య, అల్లాడి మోహన్ రావు, మంగ బిక్షపతి, నీల మధుసూదన్, నీల వెంకటేశ్వర్లు, జిల్లా నారాయణ, మల్లం ప్రసాద్, చేటిపల్లి ఉమ, కన్న సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341